ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 17 | జూన్ | 2025 పేజీలు 4



## భర్తకు ఏడేళ్ల జైలు శిక్ష

2



# సరైన మెలకువలతోనే వ్యవసాయం లాభసాటి

3



## పరిషత్ ఉన్నత పాఠశాలలో డైరీలను బహుకరించారు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 16.కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యాభ్యాస లక్ష్యం కోసం సిహెచ్ సాయిబాబా డైరీలను బహుకరించారు. ఈసందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి మన స్కూల్ పేరు జిల్లాలోని మొదటి స్థానంలో రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్, చైర్మన్ విట్టవ్వ ఉపాధ్యాయులు నబి,రమేష్,అంజయ్య,శ్రీనివాస్ స్నేహలత నాగమణి తదితరులు ఉన్నారు.



## పడిహార్ కిరణ్.. 61వ సారి రక్తదానం

కామారెడ్డి,ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 16.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గర్భవతికి అత్యవసరంగా రక్తం అవసరం ఉంటే రక్తం దానం చేసిన పడిహార్ కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎంతమందికి రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఇది 61 వ సారి రక్తదానం చేయడం అన్నారు. అవసరం ఉన్నవారికే కాకుండా ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలు ఏర్పాటు

**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 16. రత్నగిరి పల్లి గ్రామంలో సోమవారం గ్రామస్తుల సహాయంతో 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ప్రతి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలెను.**

# భర్తకు 7 సం. ల జైలు శిక్ష

### జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 16.కామారెడ్డి జిల్లా దేవునిపల్లికి చెందిన గొల్ల లక్ష్మి తన కూతురు గొల్ల భార్గవికి పెళ్లి సంబంధాలు చూస్తున్న విషయంలో పెద్ద పోతంగల్ గ్రామం, గాంధారి మండలానికి చెందిన ముక్కార శ్రీనివాస్ తండ్రి సాయిలు, 25 సం. లు అను అతను తాను భార్గవి ఇద్దరూ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నామని తానే పెళ్లి చేసుకుంటానని చెప్పి గొడవలు చేసేవాడు ఇట్టి విషయంలో పెద్ద మనుషులతో మాట్లాడి అందరి సమక్షంలో సాంప్రదాయాల ప్రకారం తేది 31.7.22 నాడు పెళ్లి చేశాము. పెళ్లి తర్వాత కొంతకాలం తన కూతురుతో శ్రీనివాస్ బాగానే ఉన్నాడని తర్వాత శ్రీనివాస్ అతని తల్లి ముక్కార లక్ష్మి, 45 సం. లు ఇద్దరు కలిసి కూతురు పై లేని పోనీ అనుమానాలు పెట్టుకొని మరియు అదనపు కట్నం తీసుకురావాల్సిందని శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేసే వారు. ఇట్టి విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు పలుమార్లు నిర్వహించి పంపించాము కానీ వారిలో ఎలాంటి మార్పు లేదు. తల్లిగారింటి వద్దనే ఉండగా ఒక కుమారుడు జన్మించాడు. అప్పుడు కూడా భర్త శ్రీనివాస్ అతని తల్లి చూడడానికి కూడా రాలేదు మళ్లీ పంచాయతీ నిర్వహించి పంపించాము. అయినను కూడా భర్త శ్రీనివాస్ అత్త లక్ష్మి వేధింపులు భరించలేక చివరికి ఏదో విషం త్రాగి ఇంట్లో పడిపోయింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా కొద్ది రోజుల చికిత్స తర్వాత భార్గవి మరణించింది. ఇట్టి విషయంలో దేవనపల్లి పోలీస్ స్టేషన్ నందు తేది 22.9.23 నాడు ఫిర్యాదు చేయగా భర్త శ్రీనివాస్ మరియు అత్త లక్ష్మి పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.విచారణలో భాగముగా సాక్షులు, మరియు డాక్టర్ రిపోర్టులు మరియు మిగితా అన్నిరకాల సాక్షాలను సేకరించి నింధితులు అగు భర్త ముక్కార శ్రీనివాస్ తండ్రి సాయిలు, 25 సం.లు మరియు అత్త ముక్కార లక్ష్మి, 45 సం.లు వారిని అరెస్టు చేసి కోర్ట్ యందు చార్జ్ షీట్ సమర్పించగా కోర్ట్ వారు సాక్షులను విచారించి, ఆధారాలను పరిశీలించి కామారెడ్డి జిల్లా సెషన్స్ కోర్ట్ జిల్లా న్యాయమూర్తి విఆర్ఆర్. వరప్రసాద్ చివరగా నింధుతుడు ముక్కార శ్రీనివాస్ పై నేరం ఋజువు అయ్యింది అని 7 సం. ల కఠిన కారాగార శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించినారు. సరియగు పద్దతి లో పరిశోధన చేసిన అధికారి అప్పటి కామారెడ్డి డిఎస్పీ ఆర్ ప్రకాష్ , జి.రాజు, దేవనపల్లి యస్ఐ, కేసును పర్యవేక్షించిన ప్రస్తుత సిఐ రామన్ పోలీసు తరపున వాదనలు వినిపించిన పిపి రాజగోపాల్ గౌడ్, కోర్ట్ కానిస్టేబుల్స్ దేవిచంద్, కోర్టు లైసనింగ్ అధికారి రాజయ్య- యస్ఐ రమేశ్వర్ రెడ్డి ఎయస్ఐ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# దొంగను పట్టించిన సీసీ కెమెరాలు

### రెండు కేసుల్లో ఇద్దరు నిందితులను అరెస్టు, రిమాండ్‌కు తరలింపు




ఎల్లారెడ్డి జూన్- 16 ( ప్రజా జ్యోతి)రెండు కేసుల్లో ఇద్దరు నిందితులకు అరెస్ట్ చేసి డిమాండ్ లు తరలించినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. వివరాల్లోకి వెళితే ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని ఈనెల 14వ తేదీన అర్ధరాత్రి హాజీపూర్ తాండ గ్రామంలోని జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయంలో హుండీ తాళం పగలగొట్టి డబ్బులు దొంగతనం చేసిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా హాజీపూర్ తాండ వద్ద ఉన్న హోటల్ సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించగా, లింగంపేట్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గొడ్డండ్ల పోలును అదుపులోకి తీసుకోని విచారించగా జరిగిన నేరానికి ఒప్పుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుండి దొంగలించిన నగదును స్వాధీనం చేసుకొని, కోర్టుకు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.కోర్టు వారెంట్‌కు హాజరుకానీ మహిళ అరెస్టు గతంలో దొంగతనానికి సంబంధించి రిమాండ్ అయిన ఒక మహిళ నిందితురాలు, కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్న నేపథ్యంలో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయబడినది. ఆ వారెంట్‌ను అమలుచేసి నిందితురాలిని అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరు పరిచగా, న్యాయమూర్తి ఆమెను జుడిషియల్ కస్టడీకి తరలించారు.



## విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ఎల్లారెడ్డి జూన్ 16 (ప్రజా జ్యోతి)విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోచవ్వ అన్నారు. సోమవారం మండలంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జహంగీర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, లక్ష్మణ్ సింగ్, ప్రియదర్శిని, బలవంతరావు, విద్య రమణ పాల్గొన్నారు.



## వ్యాయామంతో దివ్యాంగుల్లో మార్పు

ఎల్లారెడ్డి జూన్ 16( ప్రజా జ్యోతి)ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారులకు ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయిస్తే దివ్యాంగుల్లో మార్పు వస్తుందని ఫిజియోథెరపీ వైద్యులు అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక భవిత భవనంలో తెలంగాణ సర్వ శిక్షాభియాన్ వారి సహిత విద్యలో భాగంగా ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ శిబిరంలో దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ చికిత్సలు అందజేశారు. 7 గురు దివ్యాంగ చిన్నారులకు వారి తల్లితండ్రుల సమక్షంలో చేయించాల్సిన వ్యాయామ పద్ధతులను ఫిజియోథెరపీ వైద్యులు ప్రత్యక్షంగా చేసి చూయించారు. తాను చూపించి చేయించిన విధంగా దివ్యాంగ చిన్నారులకు ఇంటి వద్ద ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా వ్యాయామం చేయించడం ద్వారా దివ్యాంగుల్లో తప్పకుండా మార్పు వస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారులు ఉన్నటువంటి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో ప్రాథమిక దశలో స్వల్ప వైకల్యాన్ని గుర్తించి నట్లైతే ఫిజియథెరపీ ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. ఈ ఫిజియోథెరపీ శిబిరంలో ఐఈఆర్పి వెంకటేష్ తో పాటు దివ్యాంగ చిన్నారుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు నేస్తంలో పాల్గొన్న రైతులు

ఎల్లారెడ్డి జూన్ 16 (ప్రజా జ్యోతి)సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమానికి మండలంలో మండలంలోని మీసన్ పల్లి రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులతో కలిసి వివిధ గ్రామాల రైతులు పాల్గొని సీఎం సందేశాన్ని తిలకించారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి ముఖిద్ రైతులు, పాల్గొన్నారు.

## ఐదో వార్డులో వన మహోత్సవం

బాల్కొండ ఆర్ సి జూన్ 16 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భీంగల్ మున్సిపల్ పట్టణ పరిధిలో ఐదో వార్డు లో చెట్లు నాటడం చెట్లు పంచడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కన్నె సురేందర్ భీంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేజే నరసయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లూరి శ్రీనివాస్ వాక మహేష్ తోట సతీష్ మందుల కిరణ్ రాము బైన్ల మహేష్మున్సిపల్ సిబ్బంది



మెప్మా సిబ్బంది ఆశ వర్కర్ మరియు ఐదో వార్డ్ ప్రజలు పాల్గొనడం జరిగింది పెట్టిభీంగల్ ప్రజలందరూ ఇంటికి రెండు చెట్లు పెట్టి బెంగళూరు సిటీ లాగా చెట్లు పెంచవలసిందిగా కోరుకుంటున్నా అని అన్నారు

# కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సు

ఎల్లారెడ్డి జూన్ 16 (ప్రజా జ్యోతి)మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి . ఈ సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో రెవెన్యూ అధికారుల బృందం ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగడం జరుగుతుందని తహసీల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో భూ వివాదాలు సమస్యలు కాకుండా పట్టా పాస్ పుస్తకంలో పట్టాదారుని పేరు , క్రమ సంఖ్య నెంబర్లు , పట్టాద్దారులు పాస్ పుస్తకంలో తప్పులు దొర్లితే భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పెట్టుకున్న వాటిని సరి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయం లాభసాటి...



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 16.రైతులు వ్యవసాయంలో లాభ సాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలలో నూతనంగా రైతు నేస్తం అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం చేసినట్లు తెలిపారు. 9 రోజుల వ్యవధిలో రైతుల భూమి కలిగిన ప్రతి ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని అన్నారు.రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని ఆశీర్వదాలు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే కట్టడానికి సరిపోయిందని అన్నారు. గత పాలకులు అనాలోచిత నిర్ణయాలతోఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలోకి వచ్చే సమయానికి రైతుల నుండి ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉందని అన్నారు. గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని కానీ నేడు రైతులను రాజును చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఏ రాష్ట్రం అమలు చేయని పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ అధిగమించి నట్లు తెలిపారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పంటకు నష్ట పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని, కానీ మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు జరిగిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చేశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 మంది దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నాలు చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు వ్యవసాయంలో సాంకేతికత చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు మంచి దిగుబడులు వస్తాయని, తద్వారా భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ, ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ సీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ , జిల్లా వ్యవసాయ అధికారి ఆర్. తిరుమల ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలో పాతవి కొత్తవి మొత్తం 72 రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా జిల్లాలోని రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయాన్ని లాభ సాటిగా చేయడానికి అవసరమైన మెలకువలు నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ ను ఆదేశించారు .



## బిజెపి నాయకుడు లాచర్ల రాజేందర్‌కు పరామర్శ

కమ్మర్ పల్లి జూన్ 16 ,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండల కేంద్రంలో మండల బిజెపి నాయకుడు లాచర్ల రాజేందర్ కొన్ని రోజుల క్రితం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండడంతో సోమవారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలేటి మల్లికార్జున్ రెడ్డి పమర్శించినారు.ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సున్నం మోహన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొత్తపల్లి గణేష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రేంజర్ల గంగాధర్, నూకల మల్లేష్ ,కమలాకర్ , సంతోష్ రెడ్డి ,చింత ప్రవీణ్ , కొత్తపల్లి అరుణ్ , శ్రీరాముల శ్రావణ్, పోల్కమ్ నవీన్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.



## పలు బాధిత కుటుంబాలను మానాల పరామర్శ

ఏర్గట్ల : జూన్ 16: ప్రజా జ్యోతి : మండలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనాల మోహన్ రెడ్డి తడపాకల్ తాళ్ల రాంపూర్ మాజీ ఎంపీటీసీ అడెం సవిత ఆరోగ్యం బాగోలేనందున పరామర్శించడం జరిగింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏర్గట్ల మాజీ సర్పంచ్ పిట్ల మీనా కుటుంబాన్ని పరామర్శించారు. మునిమాణిక్యం సునీల్ బొంబాయిలో అకస్మాత్తు డాబా మీద నుండి పడి మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎస్.కె నవాబ్ రోడ్డు ప్రమాదంలో మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమదేవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుల్లె రాజేశ్వర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగా ప్రసాద్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి, రొక్కెడ సంజీవ్, ఎండి మునీర్, దొబ్బల మహేష్,రెండ్ల రాకేష్,దండవెన నంద్, కూరాకుల బోర్రన్న, రొక్కెడ చిన్న సాయన్న,జంగల సర్పంచ్,రవి రెడ్డి, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్లూర్ లో రెవిన్యూ సదస్సు... 222 దరఖాస్తు ల స్వీకరణ

కమ్మర్ పల్లి జూన్ 16, ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామం లోని గ్రామ సచివాలయం లో సోమవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సు లో 222 అప్లికేషన్ లు వచ్చినట్లు తహసీల్దార్ ప్రసాద్, ఆర్ ఐ శరత్ లు తెలిపారు. గ్రామం లో వున్న వివిధ రకాల భూ సమస్య ల అప్లికేషన్ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది దీపక్, జ్యోతి, అశోక్. నరేందర్ . రైతు లు పాలుగోన్నారు





## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల అందజేత

బాల్కొండ ఆర్ సి జూన్ 16 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లాభీంగల్ మండలంలోని బాలికల ఉన్నంత పాఠశాలలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ రహమాన్ ముఖ్యఅతిథిగా హాజరై మండల విద్యాశాఖ అధికారి స్వామి ఉపాధ్య బృందంతో కలిసి విద్యార్థులకు పాఠ పుస్తకాలు అందించారు.ఈ సందర్భంగా ఎన్ ఎస్ బి ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రహమాన్ మాట్లాడుతూ. విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంటవారికి సూచించారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వం కావున విద్యార్థులు పాఠశాలలో చేరి అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింబాద్రి, రఘువాస్, జాన్ విల్సన్, రాజేందర్, వినోద్ కుమార్, రమణ, రాములు, రాధిక,రాజ్ కుమార్, శివకుమార్, వాసుదేవ్, వినోద్ సాగర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తంలో పాల్గొన్న రైతులు

బాల్కొండ ఆర్ సి జూన్ 16 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో మెండోరా గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న రైతు నేస్తం, రైతు భరోసా ప్రారంభ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా వివిధ రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారంలో భాగంగా మెండోరా గ్రామ రైతు వేదికలో పాల్గొన్న నోడల్ ఆఫీసర్ భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ ముచ్కూర్ పిఏసిఎస్ చైర్మన్ బంగ్లా దేవేందర్, ఏఎంసీ డైరెక్టర్ చిన్నారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కన్నే సురేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేజే నరసయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, దేవనపల్లి మాజీ సర్పంచ్ గడ్డం గంగాధర్, భీంగల్ వి డి సి అధ్యక్షులు నీలం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శేఖర్, రాములు నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వానివి కక్ష సాధింపు చర్యలు

### మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

హైదరాబాద్,:తెలంగాణలో ప్రజల తరపున మాట్లాడే నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఫార్ములా ఈ కారు రేస్ కేసులో మరోసారి ఏసీబీ విచారణకు పిలవడాన్ని కాంగ్రెస్ కుట్రగా పేర్కొన్నారు. కేసీఆర్‌ను నిన్న, కేటీఆర్‌ను నేడు విచారణ పేరుతో వేధించడం ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రపూరితంగా విచారణ జరుపుతుండడాన్ని ఖండించిన ఆయన, "మరో వంద అక్రమ కేసులు పెట్టినా తలవంచం. అరెస్టులు చేసినా భయపడం" అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లు ప్రజల్లో కడిగిన ముత్యంలా నిలుస్తారని పేర్కొన్నారు.కేటీఆర్ నిఖార్సయిన ఉద్యమకారుడని, హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటేలా పనిచేసిన నాయకుడు బురద జల్లడం తగదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలును కోరుతూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు."ప్రజల కోసం గళమెత్తే నేతలను హింసించే కాంగ్రెస్ చివరికి ధ్వంసం అవ్వాల్సిందే," అని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

